విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 10, ఏప్రిల్ -2025 4 పేజీలు

శిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ గౌరవాధ్యక్షులుగా మానుగుంట మహేందర్ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఆంధ్ర రాష్ట్ర శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ గౌరవ అధ్యక్షులుగా కందుకూరు మాజీ మంత్రివర్యులు మానుగుంట మహీధర రెడ్డి, గౌరవ సలహా దారునిగా కనిగిరి మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి సంఘం విధులు నిర్వహించేందుకు తమ అంగీకారాన్ని తెలియజేశారు. రాష్ట్ర కమిటీ కార్యదర్శి గోపాలుని హరి హరరావు, సహాయ కార్యదర్శి దేవకి సుబ్రహ్మణ్యం, ప్రకాశం జిల్లా బాబా ఆలయాల అధ్యక్షులు అలహరి చంచల రావు, కందుకూరు నుండి శ్రీరామ్ మూర్తి, నరసింహారావు, కనిగిరి నుండి ముచ్చర్ల ధర్మారావు, వాగి చెర్ల వెంక టేశ్వర్లు, మహేందర్ రెడ్డిని, ముక్కు కాశి రెడ్డి ని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు సాయిదాసు, ఉపాధ్యక్షులు శ్రీ కర్లపూడి కృష్ణ, సహాయ కార్యదర్శి ఆదిపూడి సాయిరాం, మైలవరం బాలాజీ రావు, శ్రీకాకుళం నాగ భూషణం, చిత్తూరు వరలక్ష్మి, వైజాగ్ సత్య కుమార్ తమ అభినందనలు తెలియజేశారు. సాయి తత్వ ప్రచారామునకు, సేవా కార్యక్రమములకు, మా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు తెలిపారు.

రాష్ట్రంలో అన్ని వర్గాలకు కులగణన జరగాలి : సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రవ్యాప్తంగా అన్నివర్గాల వారికికులగణననిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు వారు ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మన రాష్ట్రంలోని 26 జిల్లాల్లోనూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కులగణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంపై నమ మాత్రం చేసి వదిలేసారు. ఈ కుల గణన నిర్వహిస్తే రాజకీయంగా అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి చెందతాయని దుర్మార్గపు ఆలోచనతో ఇప్పటివరకు కులగణన నిర్వహించకపోవడం వీళ్ళ రాజకీయానికి నిదర్శనం తెలంగాణ ప్రభుత్వం వాళ్ల అసెంబ్లీలో తీర్మానం చేశారు. కులగణన చేస్తామని అదేవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కులగణన చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహయ కారదర్శి సయ్యద్ సిరాజ్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, నంది పోగు రమణయ్య, సిపిఐ సీనియర్ నాయకులువి రామరాజు,దర్గాబాబు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు,సిపిఐఎంఎల్ నాయకులు రాంబాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులుశానవాజ్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శిమున్నా, మహిళా సంఘం నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులువనజ, సోఫియా, సిపిఎం నాయకులు పుల్లయ్య,ఎస్డిపిఐ నాయకులు జియా,అజీజ్ ఫైసల్, రెహమాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియార్, మహిళా సంఘం నాయకులు , శిరీష,సుజాత, గిరిజన సంఘం నాయకులుబిసి శేఖర్,దళిత సంఘం నాయకులురాయప్ప,కృపాకర్,లీలా మోహన్, రాజ్ మనోహర్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు సిద్ధం చేయండి :కలెక్టర్ ఓ.ఆనంద్

విశాలాంధ్ర- నెల్లూరు (కలెక్టరేట్) :పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించి పెండింగ్ బిల్లుల వివరాలు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. 2017-18, 2018-19 సంవత్సరాల కాలంలో డ్వామా ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధిహామీ, ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు ఇరిగేషన్ కాంక్రీటు పనులు, చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, బిల్లుల అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు మొదల్కైన అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్సీ అధికారులతో చర్చించారు. ఈ శాఖలకు సంబంధించి గతంలో చేపట్టిన పనులు, రివైజ్డ్ ఎస్టిమేట్లు, పెండింగ్ బిల్లుల పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 38 కోట్ల నీటితీరువా పన్నుల బకాయిలు వున్నాయని, సాగునీటి కాలువల పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లు రైతులకు అవగాహన కల్పించి పన్నులు చెల్లించేలా సహకరించాలని కోరారు. ఈ పన్నుల డబ్బును తిరిగి జిల్లాలోని సాగునీటి కాలువల అభివృద్ధి, మెయింటెనెన్స్ పనులకు వినియోగిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, సోమశిల ఎస్ఇ వెంకటరమణారెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్‌కుమార్, డ్వామా పీడీ గంగాభవాని, ఈఈలు నాగరాజు, మల్లికార్జున ఐ. శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, డిఇ కె. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి చొరవతో ఎక్కువ ధాన్యం కొనుగోలు

విశాలాంధ్ర-విడవలూరు :ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి విడవలూరు రైతులు విడవలూరు మాజీ సొసైటీ అధ్యక్షులు మాతూరి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం నిడవనూరులోని శ్రీనివాసరెడ్డి స్వగృహంలో విలకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సీజన్లో ఎమ్మెల్యే చొరవతో విడవలూరు మండలంలో పదకొండవేల టన్నులు దాన్య కొనుగోలు చేసినందుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఫిబ్రవరి నాలుగో తేదీ విడవలూరు కొడవలూరు మండల రైతులు కలిసి కొడవలూరు కార్యాలయంలో నిరసన తెలిపారని అన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి వెళ్లడంతో రైతులను ఎమ్మెల్యే ఇంటికి పిలిపించి పిలిపించారని అప్పటికే నాయుడుపేట సూళ్లూరుపేటలో జరుగుతున్నాయన్నారు. ధాన్యం ధర అప్పటికి 16,000 కొనుగోలు చేస్తున్నారని ఇలా జరిగితే ఇక్కడ రైతులు నష్టపోతారని ఆమె దృష్టికి తెలపడంతో వెంటనే ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ ఫోన్ చేసి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరడంతో ఆయన జాయింట్ కలెక్టర్ స్పందించి బీపీటీ రకం దాన్యం ధర 19720 వేలకు కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. రైతులు ఊపిరి పీల్చుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత రెడ్డికి రైతులందరూ ధన్యవాదములు తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో విడవలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు బెజవాడ గోవర్ధన్ రెడ్డి రైతులు అశోకరెడ్డి గుణపాటి వరధారెడ్డి మాతూర్ ప్రభాకర్ రెడ్డి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రామిరెడ్డి అవినీతి బాగోతం ఆధారాలతో బయటపెడతాం : సురేంద్ర

విశాలాంధ్ర-కావలి :కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులు సోషల్ మీడియాలో చేస్తున్న అవాస్తవ ప్రచారాలను మానుకోవాలని లేనిపక్షంలో వారి అవినీతి బాగోతాన్ని ఆధారాలతో సహా బయటపెట్టి తగిన గుణపాఠం చెబుతామని మహా జన సైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని పలికారు. "గత ప్రభుత్వ హయాంలో మీరు చేసిన అవినీతి భాగోతాలు పుంఖాను పుంఖాలుగా ఉన్నాయి. స్థలాలు లాక్కొని అక్రమంగా లేఅవుట్లు వేయడం, ఇసుక మాఫియా వంటి వ్యవహారాలు ప్రజలందరికీ తెలుసు. వాటిని ఆధారాలతో సహా బయటపెట్టాల్సి వస్తుందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, తుమ్మలపెంట రోడ్డు, కావలి, అల్లూరు, బోగోలు , దగదర్తి మండలాల్లోని వివిధ రోడ్లను అభివృద్ధి పరిచారని సురేంద్ర తెలిపారు. కావలి అభివృద్ధి సంకల్పంతో పనిచేస్తున్న ఏకైక నాయకుడు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి మాత్రమే," అని ఆయన కొనియాడారు.రెండు దఫాలు ఎమ్మెల్యేగా పనిచేసిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఆయన అనుచరులు ఇప్పుడు సోషల్ మీడియాలో కృష్ణారెడ్డి పై, ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. చెన్నై, బెంగళూరుల్లో ఉన్న వారిని కూడా ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టింది ఎవరు? ఈ చరిత్ర అంతా మా దగ్గర ఉంది. కావలి నియోజకవర్గానికి దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా రావడం ప్రజల అదృష్టం," అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో మహాజన సైన్యం నాయకులు కత్తి లక్ష్మణ్, చేవూరి జగత్ జీవన్ రామ్, చేవూరి మదన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా చైతన్యంతోనే కుటుంబ వికాసం

- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : కుటుంబంలోని మహిళలు చైతన్యవంతులైనప్పుడే కుటుంబాలు ఆర్థికంగా వికసిస్తాయని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. బుధవారం కావలి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీసీ కార్పోరేషన్ ఆధ్వర్యంలో జరిగిన కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. కుట్టు మిషన్ ద్వారా ఇంట్లోనే ఉంటూ ఉపాధి పొందవచ్చని, నెలకు రూ.15 వేలు పైన సంపాదించుకోవచ్చని అన్నారు. కావలి వస్త్ర వ్యాపారానికి ప్రసిద్ధి అని, ఉపాధి నిత్యం లభిస్తూ ఉంటుందని తెలిపారు. బట్టలు కుట్టడం అనేది ఒక కళ అని, దానిని చిన్న చూపు చూడవద్దని తెలిపారు. మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, బీసీ కార్పోరేషన్ ఈడీ నిర్మలా దేవి, కో-ఆర్డినేటర్ ఎన్.పద్మ, ఎంఈవో గోవిందయ్య, టీడీపీ కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, టీడీపీ నాయకులు నాయుడు రాంప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సమతుల్యమైన ఆహారాన్ని భుజించాలి

విశాలాంధ్ర-కావలి : సంఘ సేవకుడు మాల కొండ రెడ్డి సమాజంలో మహిళలు సమతుల్యమైన ఆహారాన్ని భుజించి ఆరోగ్యంగా జీవించాలని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని కచేరి మిట్ట అంగన్వాడి కేంద్రాల సముదాయములో గర్భ వతుల బాలింతలకు ఆరోగ్య పోషక ఆహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు వెయ్యి రోజులు మంచి సమతుల్యమైన ఆహారాన్ని విటమిన్స్ మినరల్స్ మాంసపుతులు పాలు గుడ్లు తీసుకుని వ్యాధి నిరోధక శక్తి పెంచుకుని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలని కోరారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భవతులు కేంద్రంలో ఇస్తున్న పోషకాహారాన్ని వారే భుజించి ఆరోగ్యంగా బిడ్డకు జన్మనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు శాంతి ప్రసన్నకుమారి విజయలక్ష్మి మహిళా పోలీస్ ఎన్ యశోద మహిళలు గర్భవతులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం లోని,తోపుగుంట గ్రామం నందు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయి డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామి రెడ్డి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జొన్నలు కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసెందుకు ఒక అడుగు ముందుకేసింది అన్నారు,జిల్లాలో 1000 ఎకరాలు జొన్నలు సాగుచేయడం జరిగిందన్నారు,దాదాపు 1500 టన్నులు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ ప్రతాప్, కలువాయి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోనుగుంట్ల వెంకటేశ్వర్లు,పెంచలకోన దేవస్థానం మాజీ ధర్మకర్త చల్లరఘురామిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చంద్రమౌళి నాయుడు, హరిబాబు నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు.

పేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహుకరణ

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులు ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికుడు స్వర్గీయ అళహరి రామయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారుడు అళహరి రామకృష్ణ కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉచితంగా కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళల్లో ఒకరైన జి గీత అనే నిరుపేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహుకరణ చేశారు.అనంతరం సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు, కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు అన్నదానం చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో దాత అళహరి రామకృష్ణ, దగదర్తి మండలం, ఉలవపాళ్ళ గ్రామ నివాసి పోలిశెట్టి శ్రీనివాసులు, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం వి ఎన్ ప్రసాద రావు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : జిల్లాలో విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని బహుజన ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇర్ల వెంకటరమణయ్య ట్రాన్స్ కో ఎస్ ఈ విజయన్ ను కోరారు. నెల్లూరు లోని విద్యుత్ భవన్లో బుధవారం వెంకట రమణయ్య ఎస్ఈ విజయన్ను కలిసి పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. క్యూ ఆర్ కోడ్ స్కానర్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించడం పై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట కాపు నాయకులు కొండలరావు ఉన్నారు.

మూడు వాహనాలు సీజ్

విశాలాంధ్ర-కలువాయి : తెలుగురాయిపురం అక్రమ ఇసుక రీచ్ పై మైనింగ్ అధికారులు దాడులు నిర్వహించారు,ఈ దాడులలో రెండు టిప్పర్లు,ఒక టాటా హిటాచి స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కలువాయి పోలీస్ స్టేషన్కు తరలించి ఎస్సై సుమన్కు అప్పగించారు, మైనింగ్ ఏడి బాలాజీ నాయక్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించామని మైనింగ్ ఆర్ ఐ స్వాతి తెలిపారు,వీరి వెంట టిఏలు వాణిశ్రీ, వెంకటేశ్వరరావు వున్నారు.

మాకు న్యాయం చేయండి-బాధితుని ఆవేదన

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : తమకు న్యాయం చేయాలని మర్రిపాడు మండలం పడమట నాయుడు పల్లి గ్రామ నివాసి షేక్.షబ్బీర్ కోరారు. ఈ మేరకు స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన తండ్రి పేరు పై గతంలో ప్రభుత్వం ఐదు సెంట్లు (30 అంకనముల) భూమిని కేటాయించిందని తెలిపారు. అప్పటి నుంచి భూమి తమ స్వాధీనంలో ఉంది తెలిపారు. సుమారు 6 నెలల క్రితం కిరాణం దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు తమ స్థలంలో కొంత భాగం చిన్న రూమును నిర్మించుకున్నామని తెలిపారు. అనంతరం తాము నిర్మించుకున్న రూము ప్రారంభోత్సవ పనులను చేపట్టామని తెలిపారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు తమ రూమును జెసిబి తో కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన పై తాము జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. పూర్తి స్థాయిలో జిల్లా ఉన్నతాధికారులు జరిగిన సంఘటన పై విచారణ జరిపి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: మనలోని అంగన్వాడి కేంద్రాల్లో కౌశికాహార మహోత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు అమ్మ నమ్మ, మంజుల లు తెలిపారు. బుధవారం మండలంలోని కృష్ణ పట్నం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లులకు పిల్లలకు కౌశికాహారమైన విశిష్టతను గురించి సూపర్వైజర్ అమ్మనమ్మ తెలియ జేశారు. అలాగే పిడత పోలూరు సెక్టార్ పరిధిలోని పెడతా పోలూరు మెయిన్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఇబ్బందులను పిల్లలకు పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు సునీత , పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో ప్రత్యేక పూజలు- పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో వసంతోత్సవముల సందర్భంగా సా. 6 గం లకు అనుజ్ఞ, విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్యు గ్రహణం, అంకురార్పణతో ప్రారంభ మయ్యాయి. వసంతోత్సవాల సందర్భంగా ఈనెల తేదీ.10 వ తేదీ నుండి 12 తేదీ వరకు మూడు రోజులు శ్రీవారికి ప్రత్యేక పూజలు ఉన్నందువలన స్వామివారికి జరుగు నిత్య కళ్యాణం రద్దుచేసి తిరిగి ఈ నెల 13 వ తేదీ నుండి స్వామి వారి నిత్య కళ్యాణం యధా విధంగా నిర్వహించబడునని ఆలయ ఉపకమీషనర్, కార్యా నిర్వాహణాధి కారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి తెలియజేశారు.

ఎస్టి కాలనీ అంగ న్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్- సిడిపిఓ సునంద

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని రాపూరు లోని ఎస్టీ కాలనిలోని అంగన్వాడి కేంద్రంలో సిడి పిఓ ప్రత్యక్ష పర్యవేక్షణలో సెక్టార్ సూపర్ వైజర్ రాధి క అద్వార్యాన గర్భవతులకు, బాలింతలకు,పోషణ్ పక్వాడ్ కార్య క్రమం నిర్వహించడం జరిగింది.ఈ సంద ర్భంగా సిడి పిఓ సునంద మాట్లాడు తు ఈనెల 8 వ తేది నుండి 22 వ తేదీ వరకు అన్ని అంగన్వాడి కేంద్ర లలో పక్షోత్సవాలు జరుగతున్నా యని గర్భిణీ లకు కౌన్సిలింగ్ బోలో పెతం చెయడానికి మరియు వ్యాధి నిరోధక టీకాలు గురించి, గృహ సందర్శనలో ప్రత్యేకత గురించి,1000 రోజుల గురించి సిడి పిఓ సునంద అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మం లో సెక్టార్ సూపర్ వైజర్ రాధి క, అంగన్వాడి కార్యకర్త ఉమా, తల్లులు,గర్భవతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని సున్నం వారిచింతలలో బుధవారం సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ బయన్న సీసీ రోడ్ పనులను పూజలు చేసి శంకుస్థాపన చేశారు. ఎన్నో సంవత్స రాల నుంచి ఎదురు చూస్తూ, నడవడానికి కూడా చాలా ఇబ్బందిగా వుండే రోడ్డు ఎమ్మెల్యే చొరవతో సీసీ రోడ్ మంజూరు చేపించి రోడ్ వేయించడం మాకు చాలా ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు అభివృద్ధి పనులు చేయాలన్న తెలుగుదేశం పార్టీకె సాధ్యం అని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే కాకర్లకు మండల కన్వీనర్ బయన్న కు గ్రామ ప్రజలు కృత్షతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలా రమేష్, రవి, కొండయ్య పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో మాసోత్సవాలు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని యాదవ వీధి అంగ న్వాడి కేంద్రంలో బుధవారం 7వ జాతీయ పౌష్టిక మాసోత్సవాలను సిబ్బంది ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సునీత ముఖ్యథితిగా పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య భద్రతపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవ గాహన కలిగి ఉండాలన్నారు. కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమాలు, లబ్ధిదారులు స్వయంగా పోషణ ట్రాక్టర్ లో పేర్లు నమోదు చేసుకునే విధానాలపై గర్భిణీలు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాల వివరాలను పోషణ పక్వాడ్ డాష్ బోర్డులో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి. తేజస్విని అంగన్వాడి కార్యకర్తలు ఎం చాంద్ బేగం షేక్ స్థానిక గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కొలుకోవాలి

విశాలాంధ్ర - ఉలవపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు జనసేన అధినేత పవన్ కల్యాణ్ గారి చిన్న కుమారుడు మార్క్ శంకర్ మరియు తోటి చిన్నారులు త్వరగా కోలుకోవాలని కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు సూచనలు మేరకు ఉలవపాడు మండల కేంద్రము లోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం లో స్థానిక జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. ముందుగా శాస్త్రోక్తంగా స్వామి వారికి పూజలు చేసి పవన్ కల్యాణ్ గారి గోత్ర నామంతో మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగు పడాలని నీలకంఠేశ్వరునికి పంచామృత అభిషేకం చేసి అష్టోత్తర శతనామ పూజ నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎరుకలయ్య కుటుంబానికి టిడిపి అండ

విశాలాంధ్ర-కొండాపురం : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుంకు ముడుసు ఎరుకలయ్యకు (40) తెలుగుదేశం పార్టీ అండగా నిలిచింది. కొండాపురం మండలం సాయి పేట పంచాయతీ చెందిన దామా శివబాబు జరిగిన ప్రమాదం గురించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్కి తెలియజేశారు. పేద కుటుంబం, తెలుగుదేశం కుటుంబ సభ్యుడు అని తెలియపరచగా వెంటనే స్పందిం చిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ 15000 ఆర్థిక సహాయం చేయడంతో పాటు మండలం నాయ కులకు కుంకు ముడుసు కుటుంబానికి అండగా నిలవాలని, వారికి భరోసా కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. టిడిపి పార్టీ బీమా వర్తించే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.స్థానిక నాయకుల సహకారంతో దామ శివ బాబు నాయకులతో కలిసి మృతుని నివాసానికి చేరుకొని వారికి అండగా ఉంటామని భరోసా కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతినికి భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుంకుముడుసు ఎరుకలయ్య టిడిపి సభ్యత్వం పొంది ఉన్నారు. దీంతో ప్రమాద బీమా సుమారు 5 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది. బీమా వర్తించేందుకు కావలసిన రిపోర్టులను సిద్ధం చేశారు. ఎమ్మెల్యే య కాకర్ల సురేష్ బీమా వర్తించేందుకు కృషి టాక్ చేస్తామన్నారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034,
కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణి క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, ఇ-మెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద

ఇందుమూలంగా ఈ కింద పేర్కొనబడిన రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా... సంబంధిత నోటీసులు జారీ చేసిన వ తేదీ నుంచి 60 రోజుల్లోగా తాజా పర్చిన వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులతో పాటు కంపెనీకి బకాయి పడ్డ మొత్తాలను చెల్లించవలసిందిగా ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఎంహెచ్ఎఫ్‌సిఎల్") అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుకునే సెక్షన్ 13(12) కింద డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. మీకు ప్రత్యామ్నాయ సర్వీసుగా నోటీసు యొక్క ఈ ప్రచురణ. రుణం తిరిగి చెల్లించేందుకు ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)ల ద్వారా ఈ కింద పేర్కొన్న ఆస్తి(లు) హామీగా పెట్టబడినవి.

వ. నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా సంఖ్య	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తం
1	లోన్ ఎకౌంట్ నెం. **HFLPURNLR000005015429** 1. శ్రీరామ్ శేఖర్ బాబు, 2. గ్రంధి దీపిక అలియాస్ శ్రీరామ్ దీపిక	28 ఫిబ్రవరి-2025	11-మార్చి-2025	04-మార్చి-2025 నాటికి **రూ.48,96,682.00/-** (నలభై ఎనిమిది లక్షల తొంభై ఆరువేల ఆరువందల ఎనభై రెండు పైసలు మాత్రమే)
	హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఇందుకూరుపేట సబ్ రిజిస్ట్రార్, నెల్లూరు సిటీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, నారాయణరెడ్డిపేట్ ఏరియా, గుడిపల్లిపాడు మజారా, కొత్తకాలువ, వెంగమాంబ నివాస్ లేఅవుట్, ప్లాట్ నం.1 ఉత్తరభాగం, పట్టా నం.48 & 288 & 410, ఆర్.ఎస్.నం.340, 341-ఎ మరియు 342/1 నందు గల 1440 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశంతో ఉన్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనంతో పాటు 20 అంకణముల 60 చదరపు అడుగులు లేదా 166.66 చదరపు గజాల విస్తీర్ణపు భూమి యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ఈ ప్లాట్ యొక్క మిగిలిన స్థలం, పడమర: ప్లాట్ నం: 27, ఉత్తరం: ప్లాట్ నం.49.			

పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) ఎంహెచ్ఎఫ్‌సిఎల్‌కు బకాయి చెల్లించడంలో విఫలమైనట్లయితే పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు ఎంహెచ్ఎఫ్‌సిఎల్ కలిగియున్నది. మొత్తంగా రుణగ్రహీతల నష్టాలు, ఖర్చు మరియు బాధ్యతలపై చట్ట ప్రకారం కంపెనీకి అందుబాటులో ఉన్న అటువంటి ఇతర చర్యలను తీసుకోబడతాయి. ఎంహెచ్ఎఫ్‌సిఎల్ ముందస్తు అంగీకారం లేకుండా పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు)ని విక్రయం, లీజు ద్వారా లేదా మరో విధంగా బదలాయించడం నుంచి సర్ఫేసీ చట్టం సెక్షన్ (13) లోని నిబంధనల కింద రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), & హామీదారు(లు)లను నిషేధించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 10 ఏప్రిల్, 2025 **సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున**

15న రాపూరు మండల సర్వసభ్య సమావేశం -ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 15వ తేది 11గంలకు మంగళ వారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారిణి భవాని తెలియజేసారు.ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ మండల పరిషత్ అధ్యక్షులు,మండల ప్రజా పరిషత్ రాపూరు వారి నోటు ఉత్తర్వులు ప్రకారం రాపూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన జరుగు తుందని నిర్ణయించామన్నారు. ఈ సమావేశానికి మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గసభ్యులు,గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. రాబోవు వేసవి కాల మునకు తాగునీరు, పంచాయతీ రాజ్, హౌసింగ్ కార్యక్రమాలు, రెవిన్యూ,విద్యాశాఖ, వ్యవసాయశాఖ,ఉద్యానవన శాఖ, మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ, స్త్రీ శిశు సంక్షేమం, రోడ్లు భవనాలు శాఖ, ఇరిగేషన్, విద్యుత్ శాఖ, జల జీవన్ మిషన్,వైద్య ఆరోగ్య శాఖ,పశు సంవర్ధకశాఖ, వెలుగు శాఖ, ఎక్సైజ్ ప్రొబిషన్, మత్స్యశాఖ కార్యక్రమాలపై సమీక్షిస్తారన్నారు. అధ్యక్షుల అనుమతితో ప్రవేశ పెట్టు ఇతర అంశాలపై సమీక్షించుట జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణీ భవాని తెలిపారు.

ఉపాధిహామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏపీడీ బాబూరావు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం లో భాగంగా వలేటివారిపాలెం మండలంలోని చుండి పంచాయతీలోని కాకర్లపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను కందు కూరు క్లస్టర్ ఏపీడీ బాబూరావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనిప్రదేశంలో పని చేస్తున్న కూళీల హాజరు పట్టికను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును గురించి కూలీలను అడిగి తెలుసుకొని కూళీలకు తగు చూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని ఉదయం 6 గంటలకు పనికి వచ్చి 11 గంటలకు పని ముగించుకొని పోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్దేచించిన కొలతలు ప్రకారం పనులు చేసుకొని ప్రభుత్వం నిర్వ హించిన కూళి పొందాలని అన్నారు. ఉపాధిహామీ పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. పనుల విషయంలో రాజీ పడవద్దని చూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని, పని ప్రదేశంలో నీడ, మంచినీటి వసతి కల్పించాలని పీల్డ్ అసిస్టెంట్ మేకల అశోక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్ అశోక్, పీల్డ్ అసిస్టెంట్ మేకల అశోక్, మేట్ మీనుగ వెంకట్రావు పాల్గొన్నారు.

విఆర్‌పల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు సేక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రా ల్లో ఈ నెల 8వ తేది నుండి 22వ తేది వరకు పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం కుళ్ళురు సెక్టార్ పరిధిలోని విఆర్‌పల్లిలోని అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్ వైజర్ అనుపమా రాజేశ్వరి అధ్వ ర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ ఎ రాజేశ్వరి తెలియజెస్తూ సిడిపిఓ అదేశాలతో తల్లులకు,గర్భవతులకు, 1000 రోజుల సంరక్షణపై శ్రద్ద చూపాలన్నారు. పిల్లల గ్రోత్ మోనటరింగ్, పిల్లలకు ఇవ్వవలసిన పౌష్టికాహారం తల్లులకు ఇవ్వవలసిన కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తాన్నారు.

కేజీబివీలో వృత్తివిద్యతో పాటు ట్రేడ్‌పుడ్ ప్రాసిసింగ్‌పై శిక్షణ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండ లంలోని ఈస్ట్ పోలినేనిపాలెంలోని కెజీబివీ పాఠశాలలోని విద్యార్థులకు సాదారణ విద్యతో పాటు వృత్తి విద్య ట్రేడ్ పుడ్ ప్రాసిసింగ్‌లో శిక్షణ ఇవ్వడం జరుగు తుందని పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధిని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఫస్ట్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం కొరకు కందుకూరు లోని డెలీషియా బేకరీకి వెళ్లడం జరిగిందని అన్నారు.రకరకాల కేకలు, జ్యూస్‌లు,జామ్‌ల తయారీ విధానం గురించి నేర్చుకొనుటకు, నైపుణ్యం పెంపొందించుటకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఎడ్యుకేషన్ టీచర్ వి. కళ్యాణి, విద్యార్దులుపాల్గొన్నారు.

పెనుబర్తి పంచాయతీ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గోనుపల్లి సెక్టార్ పరిధిలోని పెనుబర్తి పంచా యతీలోని అంగన్వాడి కేంద్రంలో సూప ర్వైజర్ రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సునంద అదేశాలతో ప్రతి అంగన్వాడి కేంద్రాలలో ఈ నెల 22 వరకు పోషణ్ పక్వాడ్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తల్లు లకు,గర్భవతులకు తెలియజెస్తూ కాన్పు అయిన వెంటనే బిడ్డకుతల్లి పాలు పట్టించాలని,1000రోజుల సంరక్షణ పై శ్రద్ద వహించాలని పలు విషయాలను తెలియజేసారు.

ఫేస్‌బుక్‌లో అసభ్యకర పోస్టులపై వైసీపీ నేతలు ఫిర్యాదు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : వైయస్ జగన్‌పై ఫేస్‌బుక్‌లో అసభ్యకర పోస్టులు.. నెల్లూరు జిల్లాలో పోలీసులకి వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. రావణ్ మహారాజ్ అనే ఫేస్‌బుక్ అకౌంట్‌లో గత కొంతకాలంగా వైయస్ జగన్ మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలతో పోస్టులు ఆ అకౌంట్ ఎవరిదో గుర్తించి.. చర్యలు తీసుకోవాలని కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ ఫిర్యాదు చేశారు

అయ్యప్ప స్వామికి విఘ్నేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని మద్దుల మడుగు సెంటర్ సమీపంలో వెలసిన మహావిష్ణువు,శ్రీ అ య్యప్ప దేవాల యంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామికి, విఘ్నేశ్వర స్వామి కి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు వేధమంత్రాల నడుమ అబి షేకాలు, ప్రత్యేక పూజలు నిర్వ హించిస్వామి వార్లకు నైవెద్యం సమర్పించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసారు.ఈ సందర్భంగా ఆలయ కమిటి కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి వారంలో 4 రోజులు ఆలయంలో అభిషేకాలు, పూజలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు.ప్రతి మంగళవారం శ్రీ సుబ్రమణ్యం స్వామికి,శ్రీ అభయాం జనేయ స్వామికి,ప్రతి బుధవారం శ్రీ గణపతి స్వామికి,శ్రీ అయ్యప్ప స్వామికి, ప్రతి శుక్రవారం శ్రీ ఆదిలక్ష్మీ దేవికి,ప్రతి శనివారం శ్రీ మహావిష్ణువుకు ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రతిరోజు ఉదయం స్వామివారికి నైవేద్యం సమర్పి స్తున్నామని తెలియజేసారు.ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ, సహకారాలు అందించి ఆలయ పురోభివృద్ధికి తమ వంతు సేవలం దించి స్వామి వార్ల,అమ్మ వార్ల కృపా కటాక్షాలు పొందగలరిని దేవుని ప్రార్థిస్తూన్నామని తెలియజేశారు.

ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ జిల్లా ఉన్నత పాఠశా లలో బుధవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు అంకన కవిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి శుచి కరమైన భోజనము తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు విద్యార్థుల సంఖ్యను బట్టి పప్పు నూనెలు వాడాలని వంట నిర్వాహ కులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ నాయబ్ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువింద పూడి అంగన్వాడి కేద్రంలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-మనుబోలు : మండలంలోని మడమ నూరు సేక్టర్ పరిధిలోని గురివిందపూడి అంగ న్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం బుధ వారం మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ వెంకటాచలం ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి అదేశాల మేరకు ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు పోషణ పక్వాడ్ కార్యక్రమం మండలంలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రతిరోజు జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాన్పు అయిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టించాలన్నారు. సిజరిన్ ఆపరేషన్ ద్వారా శిశు జననం అయిన ఒక గంటలోపునే తల్లిపాలు పట్టించవచ్చు అన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు నీరు,తేన, లేదా గ్రెప్ వాటర్ లాంటివి ఇవ్వకూడదన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, ఆయా తిరుపతమ్మ, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి గ్యాస్ సిలిండర్లు లోడుతో వెళ్తున్న ట్రక్ బోల్తా

విశాలాంధ్ర-వరికుంటపాడు : జాతీయ రహదారిలోని తెడ్డుపాడు బీసీ కాలనీ వద్ద అదుపుతప్పి గ్యాస్ లోడుతో వెళ్తున్న ట్రక్కు బోల్తా. డ్రైవర్ ను ట్రక్ నుండి బయటకు తీసిన గ్రామస్తులు.డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

చెల్లటూరు ఎస్టి అంగన్వాడి కెంద్రంలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర- రాపూరు: మండ లంలోని వెపినాపి సేక్టర్ పరిధి లోని కంబాలపల్లి సచివాలయం పరిధిలోని చెల్లటూరు ఎస్ టి కాలని అంగన్వాడి కెంద్రం లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వ హించడం జరిగిందని వెపినాపి సేక్టర్ సూపర్ వైజర్ సౌజన్య అద్వార్యంలో నిర్వహించారు.ఈ సంద ర్భంగా సౌజన్య తెలియజేస్తూ సిడిపిఓ అదేశాల మేరకు తల్లులకు, గర్భవతులకు,పిల్లలకు 1000 రోజుల జాగ్రత్తల గురించి,వ్యాధి నిరోధక టీకాల గురించి ఏఎన్ఎం బి.సిరీషా వివరించారు.

సచివాలయం లేని సిబ్బంది ..స్థానికులకు ఇబ్బంది

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని తూర్పు బోయ మడుగుల సచివాలయంలో సమ యపాలన పాటించని సచి వాలయ సిబ్బంది. సిబ్బంది కోసం గ్రామస్తులు పడిగాపులు గాస్తు న్నారు. వ్యక్తిగత పనుల మీద ఉన్న శ్రద్ధ చేస్తున్న ఉద్యోగంపై ఉండకపోవడం శోచనీయమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉన్న రోడ్డు పాయే.! కొత్త రోడ్డు రాకపాయే.!!

విశాలాంధ్ర- వరికుంట పాడు : మండలంలోని విరువూరు నుంచి ఒక మాదిరిగా ఉన్న పామూ రుకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ను తారు రోడ్డుగా మార్చే క్రమంలో ముం దున్న రోడ్డును పూర్తిగా తొలగించి, దానిపై కంకర చిప్స్ మాత్రమే వేశారు. సుమారు 6 నెలలు గడుస్తున్న ఇప్పటికీ అతిగతి లేదని వాహన దారులు వాపోతున్నారు. ఉన్న రోడ్డు పోయే, కొత్త రోడ్డు రాకపోయే అని వాహనదారులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డు సమస్యను పరిష్కరిస్తారని వాహనదారులు ఆశిస్తున్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం సూపర్వైజర్ సునీత

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : పుట్టిన ప్రతి బిడ్డకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించినట్లయితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. బుధవారం వలేటివారిపాలెం మండలం లో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపెర్వైజర్ సునీత అధ్యక్షతన మాలకొండ, పోకూరు గ్రామంలో 7వ జాతీయ పోషకాహార పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకి, ,మొదటి 1000 రోజులలో పౌష్టికాహార ప్రాముఖ్యత బాలింతలు మరియు సంరక్షకులతో అవగాహన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ కె సునీత, స్కూల్ టీచర్ వి వజ్రమ్మ,సీ హెచ్ సుజాత, సీ హెచ్ శ్రీనివాసులు,అంగన్వాడీ కార్యకర్తలు సీ హెచ్ పార్వతి, సరస్వతి, ఆశీర్వాదం, సుజాత, సుభాన్ భీ, ఆయాలు సుశీల, శ్యామల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంస్కృతి స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : శ్రీ సంస్కృతి స్కూల్‌లో గ్రేడియేషన్, డే ఘనంగా నిర్వహించారు . ఈ ప్రత్యేక వేడుకలో యూకేజీ 5వ తరగతి విద్యార్థులు విద్యా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు.కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. అనంతరం భక్తితో నిండిన ప్రార్థన గీతం ఆలపించారు. ప్రిన్సిపాల్ డి. శివకుమార్ అతిథులు, తల్లిదండ్రులు విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రారంభ విద్యా దశలు ఒక విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది కడతాయని ఆయన ప్రస్తావిస్తూ, యూకేజీ 5వ తరగతి విద్యార్థుల పురోగతిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ శ్రీ కోంకా చంద్రశేఖర్ ,, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి ఉన్నత శిఖరాలే లక్ష్యంగా నూతనోత్సాహంతో ధైర్యంగా ముందుకెళ్లాలని .ఉపాధ్యాయులు తల్లిదండ్రుల భాగస్వామ్యానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.యూకేజీ 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. చిన్నారుల చిరునవ్వులు, కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఈ వేడుకలో శాస్త్రీయ నృత్యాలు, నాటికలు విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి.కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి అకడమిక్ కో ఆర్డినేటర్ ఆర్. శకుంతల ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తల్లితండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రవీణ్ మూర్తి పై అనుచిత వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర-నెల్లూరు (కలెక్టరేట్) :డాక్టర్ ప్రవీణ్ ఆగడాల మృతిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని బుధవారం క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డాక్టర్ ప్రవీణ్ ఆగడాల మృతి అనుమానాస్పదంగా ఉందని ఇలాంటి సమయంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు ఇలా చేయడం క్రైస్తవ సమాజాన్ని కించపరచడమే అని వారు తెలిపారు. పెద్ద సంఖ్యలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం సమర్పించారు.

పిడూరులో పౌష్టికాహార వారోత్సవం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం పిడూరు గిరిజన అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రవణమ్మ ఆధ్వర్యంలో బుధవారం పోస్టికాహర వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి సెంటర్లో ప్రతిరోజు పోషకాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు పౌష్టికాహార పక్షోత్సవం పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. రెండు సంవత్సరాల వరకు చాలా ముఖ్యమైన రోజులని సూచించారు. గర్భవతులు బాగా పోషకాహారం తీసుకుని కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు కృష్ణవేణి ,విజయమ్మ, మహాలక్ష్మి, ఆయా సరోజనమ్మ, సుబ్బమ్మ, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి,అక్రమార్జనలో కాకాణి మేటి : బొబ్బేపల్లి సురేష్ నాయుడు విమర్శ

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాని గోవర్ధన్ రెడ్డి శాసనసభ్యులుగా, మంత్రిగా పనిచేసిన కాలంలో చేసిన అవినీతి, అక్రమాలు తవ్వే కొద్ది బయట పడుతున్నాయని, దీంతో ఆయన పోలీసులకు సైతం చిక్కకుండా అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగిందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. బుధవారం ముత్తుకూరు మండల కేంద్రంలో జనసేన నాయకులు షేక్ రహీం షాపు వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరదాపురంలో 250 కోట్ల రూపాయలకి పైబడి మైనింగ్ మాఫియా చేయడం జరిగిందన్నారు. ఇది వాస్తవం అక్కడ పరిమిషన్ లేకుండా ,నాటు పేలుడు పదార్థాలు ఉండడం వాస్తవం, అయితే గత రెండు రోజుల నుంచి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం పెట్టి కాకాణి గోవర్ధన్ రెడ్డి అవినీతి చేయలేదు, అక్కడ మైనింగ్ మాఫియా జరగలేదు, అక్కడ నాటు బాంబులు లేవు ,ఇదంతా తప్పుడు ప్రచారం అణిచివేయడానికి అని చెప్పి మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడుతున్నటువంటి ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మీ వైసీపీ పరిపాలనలో మైనింగ్ మాఫియా తరలింపు జరిగే సమయంలో మూడు రోజులపాటు నేటి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దీక్ష చేసింది వాస్తవం కాదా అని అన్నారు. గూగుల్ ఫోటోల ద్వారా అక్కడ అనుమతులు లేని నాటు బాంబులు,అక్రమంగా బస్తాలకు ఎత్తితెల్ల బంగారం మొత్తం గూగుల్ ఫోటోల ద్వారా కేంద్ర గనుల శాఖ కి, జిల్లా కలెక్టర్ కి ఆనాటి అధికారులు అందరికీ కూడా పంపించడం జరిగింది వాస్తవమన్నరు. ఈ అక్రమ మైనింగ్ లో ముద్దాయి నెంబర్ 4 కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇందులో భాగస్వామ్యం లేకపోతే ఎందుకు పారిపోయాడు, ఎందుకు కనిపించడం లేదు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏమన్నా నిజాయితీపరుడా, నీతివంతుడ చెప్పండి చంద్రశేఖర్ రెడ్డి అని కోరారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి నోరు ఉంది కదా అని చెప్పి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శించినప్పుడు మీరు ఎక్కడున్నారు సార్, మిమ్మల్ని మీ కుటుంబ సభ్యుల్ని వ్యక్తిగతంగా దూషణలు చేస్తే మీరు చూస్తూ ఊరుకుంటారా, మీ స్కూల్లో చదివే పిల్లలకి మీరు నేర్పించే సంస్కారం ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు. అవినీతి చేసినటువంటి వ్యక్తిని వెనకేసుకుని వస్తున్నారంటే, మిమ్మల్ని ఏమనాలి నెల్లూరు జిల్లాలో ఉన్న వైసిపి నాయకులారా మీరు నీతి నిజాయితీల గురించి పరిపాలన గురించి కుల, మత, వర్గ బేధాలు గురించి మాట్లాడే అర్హత కోల్పోయారన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, బోలా అశోక్, చిన్న, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు తాగునీటి గుంటలు ఏర్పాటు : గ్రామస్తుల హర్షం

విశాలాంధ్ర - కొండాపురం :ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు గానుగపెంట గ్రామపంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న జంతువులు తాగునీరు దొరక్క మృత్యువాత పడుతున్నాయి అని అటవీ వన్య ప్రాణాల ప్రాంతంలో సిమెంటుతో తాగునీటి గుంటలను నిర్మించారు. గ్రామ టిడిపి నాయకులుకిలారి నరేంద్రసహకారంతో ఈ నీటి గుంటలను ఏర్పాటు చేశారు.శ కిలారి నరేంద్ర ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా ఈ గుంటలకు నీటిని సరఫరా చేస్తున్నారు. జింకలు, దుప్పిలు వంటి ఆడవి జంతువులే కాక పశువులు, మేకలు ,గొర్రెలు వంటి జీవాలు కూడా ఈ నీటి గుంటలో నీరు తాగి దాహాన్ని తీర్చుకుంటున్నాయి. నీటి గుంటలు ఏర్పాటు పట్ల గ్రామస్తులు, జీవాల కాపరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ కార్యకర్తను పరామర్శించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రామచంద్ర రెడ్డి హాస్పిటల్‌ల్లో గ్యాస్ సిలిండర్ పేలి గాయాలు పాలై చికిత్స పొందుతున్న నెల్లూరు శ్రీనివాస్ నగర్ 3 వీధికి చెందిన వైసీపీ కార్యకర్త కరకల రమణమ్మ నువైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి రమణమ్మను పరామర్శించి అధైర్యపడవద్దని త్వరగా కోలుకుంటారని ఆమెకు ధైర్యం చెప్పారు. అనంతరంరమణమ్మ కుమారుడితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడి పార్టీ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు.

ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక (నార్త్) పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలకు చెందిన విద్యార్థి నవోదయ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థిని అభినందించారు. అనంతరం ఎస్సే 2 పరీక్షలను పరిశీలించినారు విద్యార్థులకు ప్రతిరోజు లైబ్రరీ బుక్స్,ఫిక్టోరియల్ డిక్షనరీలు అందజేసి వారికి పూర్తి అవగాహనతో ఏకాగ్రతతో చదివేటట్లు చూడాలని సూచించారు 20వ తేదీ తరువాత ప్రతిరోజు ప్రతి పాఠశాల సిబ్బంది ఎన్రోల్మెంట్ డ్రైవ్ ను నిర్వహిస్తూ తమ క్యాచ్మెంట్ పరిధిలోని 5 సంవత్సరాల నిండిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం అందజేయుచున్న సివి రామన్ విద్యార్థుల కిట్స్, తల్లికి వందనం, నాణ్యత గల మధ్యాహ్న భోజనం, హామీతో కూడిన నాణ్యమైన విద్య లాంటి పథకాలను వివరించాలన్నారు వేసవి సెలవులలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రతిరోజు విద్యార్థులకు వివరించాలన్నారు చల్లని మంచినీటి సదుపాయం కల్పించాలని సూచించారు.

విధులు నిర్వహించకుండానే జీతాలు ఎలా ఇస్తాం :డాక్టర్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-జలదంకి : జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్ గా గతంలో పనిచేసిన రసూల్ సాహెబ్ 18 నెలలకు జీతాలు పెట్టమని తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని జలదంకి పిహెచ్సి వైద్యాధికారి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ పని చేశాడో తెలియకుండా, విధులు ఎక్కడ నిర్వహించాడో సమాచారం లేకుండా తాను ఎలా జీతాలు పెట్టగలనని డాక్టర్ అన్నారు. జలదంకి పిహెచ్సి నుంచి రసూల్ సాహెబ్ 2022 సంవత్సరంలో వర్క్ అడ్జస్ట్ మీద సర్వాయిపాలెం పీహెచ్సీకి వెళ్లాడన్నారు. తాను జీతాలు పెట్టలేదంటూ పలువురుని ప్రలోభ పెట్టి పలు ఆరోపణలు చేయించాడని, జిల్లా ఉన్నతాధికారుల చేత ఈనెల 7న ఈ విషయంపై జలదంకి పిహెచ్సిలో విచారణ చేయించాడన్నారు. రసూల్ సాహెబ్ పెడుతున్న ఇబ్బందులను తాళలేకనే తాము విలేకరుల సమావేశం నిర్వహించాల్సి వచ్చిందన్నారు. బుధవారం జలదంకి పిహెచ్సిలో డాక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జలదంకి పిహెచ్సిలో డాక్టర్ల తో పాటు దాదాపు 70 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, కేవలం ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేసిన రసూల్ సాహెబ్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల విచారణలో అన్ని విషయాలు తెలియజేశామని, అధికారులు తీసుకునే చర్యలకు తాము కట్టుబడి ఉంటామని డాక్టర్ పేర్కొన్నారు. ఎక్కడ విధులు నిర్వహించారో సరైన సమాచారం లేకుండా తాను ఎలా జీతాలు పెట్టగలనని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలైన గర్భవతులు మహిళలు జలదంకి పిహెచ్సికి వస్తుంటారని ల్యాబ్ టెక్నీషియన్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పలు దఫాలుగా జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా సమాచారం అందజేశామన్నారు. ఇవన్నీ పరిశీలించకుండా బిజెపి నాయకులు ఇటీవల ల్యాబ్ టెక్నీషియన్ విషయంపై ప్రెస్ మీట్ పెట్టి ఏకపక్షంగా మాట్లాడారని, విషయం తెలుసుకొని మాట్లాడి ఉంటే బాగుండేది అన్నారు. శాలరీ పెట్టలేదు ల్యాబ్ టెక్నీషియన్ కి ఏదైనా జరిగితే మీరే బాధ్యత అంటూ వడ్డే శ్రీనాథ్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడడం పై ఎలాంటి ఆర్డర్ లేకుండా శాలరీలు ఎలా పెట్టగలను అంటూ డాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇక్కడ జరిగింది ఒకటైతే ప్రజలలోకి ఎన్నో అపోహలు వెళ్తున్నాయని, విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికే విలేకరుల సమావేశం నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.